# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500027.

సర్క్యులర్ నెం.10/2018 తేది.14-05-2018

కామ్రేడ్,

## మేడే శుభాకాంక్షలతో

ప్రపంచంలోని కార్మికులందరికీ "మేడే" మరువరాని దినము, షికాగో పట్టణంలోని "హే" మార్కెట్‌లో పనిచేస్తున్న కార్మికులు వెట్టిచాకిరీతో బాధపడుతున్నారు. ప్రతి రోజు 12 గంటలకు పైగా పనిచేస్తున్నారు. వారందరు కలిసి తేది. 04-05-1886న పని గంటలు తగ్గించాలని ఒక ఊరేగింపుగా బయలు దేరారు. కానీ అక్కడి ప్రభుత్వము వారిపై అమానుషంగా కాల్పులు జరిపింది. వేలాది కార్మికులు అసువులు బాసారు. ఆందోళన కార్యక్రమానికి కారకులని భావించి కా॥ పార్సన్, కా॥ స్ప్రైస్, కా॥ ఎంజెల్ మరియు కా॥ ఫిషెర్‌లను తేది. 11-05-1887 న ఉరితీసారు. ఈ ఘటన తర్వాత "పారిస్" పట్టణములో 1889లో కార్మికులు, మేధావులు ఈ చర్యను ఖండిస్తు ప్రపంచ కార్మికులందరు ఏకం కావాలని పిలుపు నిచ్చారు. మరియు ప్రతి సంవత్సరము 1వ మే దినమును ప్రపంచ కార్మిక దినముగా పరిగణించాలని నిర్ణయించారు. 1వ మే దినము 1990 నుండి ప్రపంచములోని అన్ని దేశాలు కార్మిక దినంగా జరుపుకుంటున్నారు. అప్పుడు భారత దేశంలో స్వాతంత్ర్య సాధనలో అల్లకల్లోలముగా యున్నది. అయినా మే డేను 1923 నుండి మన దేశంలో కూడా జరుపుకుంటున్నాము. ఎందరో కార్మికుల త్యాగాల ఫలితమును మన కార్మికులు మరచిపోరు. వాటి ఫలాలు ఈ తరంవారందరికి దక్కినవి. అయిన ఇప్పటికీ వెట్టి చాకిరి పోలేదు. వేలాది మంది క్యాజువల్, కాంట్రాక్టు మజ్దూర్లు కొన్ని వసతులు పొందినా పూర్తి స్వేచ్ఛ సాధించుకోలేదు. "మేడే వర్ధిల్లాలి", "కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి".

<u>3వ వేతన సవరణపై పరిస్థితి:</u> డి.ఒ.టి. సెక్రటరీ గారు వ్రాసిన ఉత్తరానికి డి.పి.ఇ. నుండి జవాబు వచ్చింది. దానిప్రకారము "అఫర్డబులిటీ క్లాజ్" ను మినహాయింపు కేంద్ర క్యాబినెట్ చేతిలో యున్నది. కావున డి.ఓ.టి. సెక్రటరీ ఈ విషయాన్ని గుర్తించాలని సూచించినది. అంటే ఇప్పుడు డి.ఒ.టి.లో దానిపై ఒక "నోట్" తయారు చేసి మన మంత్రి గారైన శ్రీ మనోజ్ సిన్హా గారి ద్వారా క్యాబినెట్‌కు పంపిస్తారని తెలిసింది. కేంద్ర క్యాబినెట్ ద్వారా "అఫర్డబులిటీ" క్యాజ్‌ను బి.ఎస్.ఎన్.ఎల్.లో 3వ పి.ఆర్.సి. జరుగడానికి మినహాయింపు ఇచ్చిన తర్వాతనే చర్చలు మొదలవుతాయని, తాజా పరిస్థితి గూర్చి ఆల్ యూనియన్స్ / అసోసియేషన్లు డి.ఓ.టి. సెక్రటరీ గారిని మరియు మన మంత్రి గారిని కలువటానికి ప్రయత్నిస్తున్నారు.

టవర్ సబ్సిడరీ కంపెనీ విషయము రోజుకో మలుపు తిరుగుతున్నది, టవర్ కంపెనీని ఏర్పాటు చేసి బి.ఎస్.ఎన్.ఎల్.ను బలహీన పరచుటకు జరుపుగున్న ప్రయత్నాలను ఆపుటకు ఆల్ యూనియన్స్ / అసోసియేషన్స్‌లు నిరంతరముగా ఆందోళనా కార్యక్రమాలు చేపట్టుచున్నవి. నాయకులకు సహకరిస్తున్న కార్మికులదరికి ఎన్.ఎఫ్.టి.ఇ. తెలంగాణ సర్కిల్ విప్లవాభివందనములు తెలియచేస్తుంది. బి.ఎస్.ఎన్.ఎల్. బోర్డు మాత్రము ఇప్పటి వరకు టవర్ కంపెనీకి నియమించబడిన సి.ఎం.డి. గారిని అధికారికంగా గుర్తించలేదు. పరిణామాలు ఎలా ఉంటాయో చెప్పలేము. మన పోరాట పటిమపై ఆధారపడి యున్నది. తేది. 08-05-2018న జరిగిన సమావేశములో టవర్ కంపెనీని రోల్‌బ్యాక్ చేయటానికి లీగల్‌గా ప్రయత్నించాలని ఆల్ యూనియన్స్/అసోసియేషన్లు నిర్ణయించాయి. బి.ఎస్.ఎన్.ఎల్.లో నష్టాలు పెరుగుతున్నాయన్నది తాత్కాలికమే అది కార్మికుల జీతాల వల్లనో మరియు మన పని తనము గూర్చి కానేకాదు. ప్రైవేటు ఆపరేటర్లకు వత్తాసు పలుకుతున్న ఈ ప్రభుత్వ విధానాలే కారణము. ముఖ్యముగా రిలియన్స్ జియో వల్లనే అనేది నగ్న సత్యము.

నిజామాబాద్ జిల్లా 6వ వార్షిక సమావేశము తేది. 16-04-2018న మున్నూర్ కాపు సంఘ ఆవరణలో కా॥ వెంకట్ గౌడ్ గారి అధ్యక్షతన నిర్వహించబడినది. మొదట జాతీయ పతాకన్ని కా॥ సాబీర్ అలీ గారు, ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాను కా॥ జ్ఞానచంద్ గార్లు ఆవిష్కరించినారు. జిల్లా నలుమూలల నుండి 150 మంది ప్రతినిధులు హాజరైనారు. కా॥మస్తాన్ వలీ జిల్లా కార్యదర్శి వార్షిక నివేదిక మరియు జమా ఖర్చుల నివేదికలను సభ ఆమోదానికి కోరగా, సభ ఏకగ్రీవంగా ఆమోదించినది. జిల్లా కార్యదర్శులు జిల్లా ఆర్గనైజేషన్

మరియు సమస్యలపై క్లుప్తంగా తెలియచేసారు. బ్రాంచి కార్యదర్శులు మాట్లాడుతూ ఈ సంవత్సరంలో ట్రాన్స్‌ఫర్లు నిష్పక్షపాతముగా జరుగాలని కోరారు. కొందరు అధికారులు ఒక యూనియన్‌కు వత్తాసు పలుకుతూ ఇతరులను ఇబ్బందిపెట్టే విధానము సరికాదని చెప్పారు. ఆ తరువాత జరిగిన బహిరంగ సభకు డి.జి.ఎం. (టెక్) మరియు జిల్లాలోని అధికారులందరు హాజరై తమ అభిప్రాయాలను తెలిపారు. మరియు ఎ.ఐ.బి.ఎస్.ఎన్.ఎల్.ఇ.ఎ, ఎస్.ఎన్.ఎ(ఐ), సేవ బి.ఎస్.ఎన్.ఎల్., జిల్లా కార్యదర్శులు కూడా సందేశములు ఇచ్చారు. కా॥ పంచాక్షరి సర్కిల్ ఉపాధ్యక్షులు మరియు సర్కిల్ కార్యదర్శి గార్లు బి.ఎస్.ఎన్.ఎల్. ఆర్థిక పరిస్థితి, 3వ వేతన సవరణ, టవర్ కంపెనీల ఏర్పాటు వల్ల బి.ఎస్.ఎన్.ఎల్.కు నష్టాలు, పి.ఎల్.ఐ. (బోనస్), ప్రమోషన్లపై వివరణ ఇచ్చారు. కా॥ వెంకట్ గౌడ్, కా॥ మస్తాన్‌వలీ, కా॥ శ్రీనివాస్ గౌడ్ గారు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శి మరియు కోశాధికారులుగా ఏగ్రగ్రీవంగా ఎన్నికైనారు. ఆహ్వాన సంఘము వారు హుందాగా వ్యవహరించి సమావేశములు సజావుగా జరుగడానికి సహకరించిన వారికి ధన్యవాదములు. చివరిగా కా॥ జ్ఞాన్‌చంద్ గారు వందన సమర్పణతో సమావేశాలు ముగిసినావి.

కారుణ్యనియామకాలపై తెలంగాణ రాష్ట్రము ఏర్పడిన తరువాత "హెచ్.పి.సి" జరుగబోతుంది. కావున కొందరి అభ్యర్థుల వెల్ఫేర్ రిపోర్టును జిల్లాల నుండి తెప్పించాలని సర్కిల్ ఆఫీసు కోరుచున్నది. ఆ రిపోర్టులు వచ్చిన తరువాతనే ."హెచ్.పి.సి." జరుగుతుంది. ఆ తర్వాత నియామకాలు జరుగుతాయి. తొందరగా "హెచ్.పి.సి" జరిపించటానికి సర్కిల్ యూనియన్ ప్రయత్నిస్తున్నది.

ఆల్ ఇండియా మెడికల్ పాలసీపై చర్చలు జరుగుచున్నవి. క్రొత్త విధానము తొందరలో రాగలదని తెలుస్తుంది. ఇన్సూరెన్స్ విధానమును అమలు చేయాలనే దానిపై కూడా చర్చలు జరుగుచున్నవి గ్రహించాలి.

జె.ఇ. (టి.టి.ఎ) పరీక్షలో దేశంలో ఉన్న ఖాళీలు - 9145, ఉత్తీర్ణులు అయిన వారు 94 అంటే 1.03% తెలంగాణలో 5గురు మాత్రమే ఉత్తీర్ణులు అయ్యారు. 7 రాష్ట్రాలలో ఒక్కరు కూడా ఉత్తీర్ణులు కాలేదు. ప్రశ్నలు కఠినంగా యున్నవని, ఔటాఫ్ సిలబస్ ప్రశ్నలు ఉన్నవని, జవాబులు తప్పుగా యున్నవని చెప్పినా మేనేజ్‌మెంట్ స్పందించలేదు. ఈ విషయాలన్నియు డైరెక్టర్(హెచ్.ఆర్) గారి దృష్టికి తీసుకువెళ్ళి రిజల్ట్సును రివ్యూ చేయించడానికి ఆల్ ఇండియా యూనియన్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది వేచిచూడాలి.

20-08-2017న జరిగిన టి.టి. పరీక్ష తర్వాత ఎస్.సి.కోటాలో 4గురు అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. ఎ.పి. నుండి ఇద్దరు తెలంగాణ నుండి ఇద్దరు ఉత్తీర్ణులైనారు. వారికి శుభాభివందనములు తెలియజేస్తున్నాము.

తేది. 12-05-2018 కరీంనగర్ జిల్లా కార్యవర్గ సమావేశము కా॥ పి. రాజయ్య గారి అధ్యక్షతన ఫిల్మ్ సొసైటీ అవరణలో జరిగినది. కా॥ శ్రీరాంరెడ్డి, జిల్లా కార్యదర్శి గారు జులై తర్వాత జరిగిన పరిస్థితులపై రిపోర్టు ఇచ్చినారు. బ్రాంచ్ కార్యదర్శులు మాట్లాడుతూ ఆర్గనైజేషన్‌ను జిల్లాలో బలంగా చేయయానికి ప్రయత్నిస్తామని చెప్పారు. సీనియర్ నాయకులైన కా॥ వి. మహేష్ గారు మాట్లాడుతూ జిల్లాలో ఎన్.ఎఫ్.టి.ఇ.ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని చెప్పారు. కా॥ కె. లక్ష్మీరాజం జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హాజరైనారు. కా॥ కె. రామిరెడ్డి ఎ.సి.ఎస్. మరియు కా॥ ఎ. కిషన్, సర్కిల్ నిర్మాణ కార్యదర్శి కూడా హాజరైనారు. సర్కిల్ కార్యదర్శి తన ప్రసంగంలో 3వ పి.ఆర్.సి, టవర్ కంపెనీ రోల్‌బ్యాక్, పి.ఎల్.ఐ. కారుణ్య నియామకాలు, మరియు జె.ఇ.ఎల్.ఐ.సి., టి.టి. పరీక్షల గూర్చి వివరంగా తెలియచేసారు. జిల్లా కార్యదర్శి బ్రాంచి కార్యదర్శులు అడిగిన సమస్యలపై సవివరంగా జవాబులిచ్చారు. జిల్లా కార్యవర్గములో నున్న ఖాళీలలో కా॥ జి. రాజమొగులయ్యను వైస్ ప్రెసిడెంట్‌గా, కా॥కె. నాంచారయ్యను ఎ.డి.ఎస్.గా మరియు కా॥ ఎస్. రాజేందర్‌ను కోశాధికారిగా ఎన్నుకున్నారు. కా॥ సి.హెచ్. వేణుగోపాల్ రావు గారి వందన సమర్పణతో సమావేశము ముగిసింది.

భవదీయుడు

**(ఎ.రాజమౌళి)**

సర్కిల్ కార్యదర్శి,

తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి.ఇ. - జిందాబాద్ / కార్మికుల ఐక్యత - వర్థిల్లాలి / బి.ఎస్.ఎన్.ఎల్. లాంగ్ లీవ్**